

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - ఏలూరు

రోజురోజుకూ వేసవి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి జిల్లా ప్రజలకు సూచించారు. ఎండ తీవ్రత, వడగాల్పుల సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండ తీవ్రత గురించి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ ఎండ తీవ్రత వల్ల అప్రమత్తంగా ఉంటూ నెత్తికి టోపీ లేదా రుమాలు కట్టుకుని, కాటన్ వస్త్రాలు ధరించాలని సూచించారు. తరచుగా నీటిని తాగుతూ ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ కలిపిన నీటిని తాగాలన్నారు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరు లేక నిమ్మకాయ రసం, కొబ్బరినీరు తాగాలన్నారు. ఏవైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యుడిని సంప్రదించాలన్నారు. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బొనేటెడ్ శీతల పానీయాలు మానుకోవాలని సూచించారు.

ఎన్‌టిఆర్ వైద్యసేవలో..
నిరసన గళం..!

- 17 ఏళ్లుగా ఫీల్డ్ సిబ్బంది సమస్యలకు పరిష్కారం కరువు
- కూటమి ప్రభుత్వంలోనూ మార్పు శూన్యం
- నేడు, 24వ తేదీన జిల్లా సమన్వయకర్తల కార్యాలయాల వద్ద నిరసనలు
- రెండు జిల్లాల్లో 124 మంది వరకూ వైద్యమిత్రలు, ఇతర సిబ్బంది
- అరకొర జీతంతో అవస్థలు.. క్యాడర్ కేటాయింపు నిల్
- ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తింపు, కేడర్ అమలుకు డిమాండ్



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు పోరుబాట పట్టారు. 17 ఏళ్లుగా కొనసాగుతున్న సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని సోమవారం, 24వ తేదీన రెండు రోజుల పాటు శాంతియుత నిరసనకు దిగుతున్నారు. జిల్లా సమన్వయకర్తల కార్యాలయాల వద్ద నిరసనలు కొనసాగించి వినతిపత్రాలు ఇవ్వనున్నారు. గతంలో ఆరోగ్యశ్రీ, ప్రస్తుతం ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ఎన్‌టిఆర్ వైద్యసేవలో ఉద్యోగులుగా వైద్య మిత్రలు, టీం లీడర్లు, జిల్లా మేనేజర్లు, ఆఫీస్ అసోసియేట్లు, సిసి మానిటరింగ్ డిఇఒలు పనిచేస్తున్నారు. ఏలూరు జిల్లాలో 69 మంది, పశ్చిమలో 55 మంది పనిచేస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పనిచేస్తున్న పరిస్థితి ఉంది. ప్రస్తుత పరిస్థితిలో ఎన్‌టిఆర్ వైద్యసేవలో అందిస్తున్న వైద్యసేవలు ప్రజలకు అత్యంత కీలకంగా మారాయి. వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడంతో డయాలసిస్, ఎముకలకు సంబంధించిన అనేక ఆపరేషన్లు, క్యాన్సర్‌తోపాటు అనేక రోగాలకు వైద్యసేవ ట్రస్ట్ ద్వారానే వైద్యసేవలు జనం పొందుతున్న పరిస్థితి కొనసాగుతోంది. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పేరుతో ఈ పథకం కొనసాగించింది. ఎన్‌టిఆర్ వైద్యసేవా ట్రస్ట్ కింద ఏలూరు జిల్లాలో 107 ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందుతుండగా, వీటిలో 31 ప్రభుత్వ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఉన్నాయి. పశ్చిమలో 73 ఆసుపత్రుల్లో ఎన్‌టిఆర్ వైద్యసేవలు అందుతుండగా 23 వరకూ ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయి. ఎన్‌టిఆర్ వైద్యసేవ సక్రమంగా అమలు చేయడంలో అందులో పనిచేస్తున్న ఉద్యోగులదే కీలక పాత్ర. అలాంటి ఉద్యోగుల పరిస్థితి మాత్రం అత్యంత ఘోరంగా ఉంది చెప్పొచ్చు. ఎన్‌టిఆర్ వైద్యసేవలో చాలామంది 17 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ఉద్యోగులకు ఇచ్చే జీతం మాత్రం రూ.15 వేలు కాగా, కటింగ్‌లు పోను చేతికొచ్చే జీతం రూ.13,080 మాత్రమే. ప్రస్తుతం కూరగాయల నుంచి నిత్యావసర ధరల వరకూ ఆకాశాన్ని తాకుతున్నాయి. స్కూల్ ఫీజులు వంటివి అదనంగా ఎత్తులో ఉన్నాయి. అయినప్పటికీ ఎన్‌టిఆర్ వైద్యసేవ ఉద్యోగుల జీతాలు మాత్రం పెరగడం లేదు. దీంతో ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులను కలిసి విన్నవించుకున్నా సమస్యలు పరిష్కారం దొరకని పరిస్థితి నెలకొంది. దీంతో తమ సమస్యల పరిష్కారం కోసం ఎన్‌టిఆర్ వైద్యసేవా ఉద్యోగులు నిరసన గళం విప్పారు.

కనీస డిమాండ్లు సైతం పరిష్కరించలేరా?

ఎన్‌టిఆర్ వైద్యసేవలో పనిచేస్తున్న ఉద్యోగులు గొంతెమ్మ కోర్కెలు ఏమీ కోరడం లేదు. 17 ఏళ్లుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించి జిఒ ఎమ్ ప్రకారం కేటగిరి-1 డిపిఒ (డిజిటల్ ప్రొసెసింగ్ ఆఫీసర్) క్యాడర్ అమలు చేయాలని కోరుతున్నారు. ఉద్యోగులు ఎవరైనా చనిపోతే వారి కుటుంబాలకు రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా, పదవీ విరమణ బెనిఫిట్స్‌గా రూ.పది లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ కల్పించాలని కోరుతున్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగులకు అంతర్గత ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఎన్‌టిఆర్ వైద్యసేవలో పనిచేస్తున్న ఉద్యోగులు అడుగుతున్న డిమాండ్లు చాలా సాధారణమైనవని చెప్పొచ్చు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరడం ఏవిధంగా తప్పు అవుతుందో ప్రభుత్వం చెప్పాల్సి ఉంది. ఎన్‌టిఆర్ వైద్యసేవలో వైద్యం పొందే రోగులు చేరినప్పటి నుంచి డిశ్చార్జ్ వరకూ అన్ని పనులూ ఉద్యోగులే నిర్వహిస్తుంటారు. ఎంతోమంది రోగులకు సహాయకారిగా ఉంటూ అన్ని విషయాలూ తెలియపరుస్తూ అవగాహన కల్పిస్తారు. సామాన్య ప్రజానీకంతో పనిచేసే కీలకమైన ఉద్యోగులు వీరు. అలాంటి ఉద్యోగుల సంబంధించిన కనీస సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యతగా చెప్పొచ్చు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్‌టిఆర్ వైద్యసేవ ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.

పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి
- సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోండి
- సెల్ ఫోన్లకు అనుమతి లేదు
- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



ప్రజాశక్తి - ఏలూరు

ఈ నెల 17వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవని తెలిపారు. సోమవారం నుంచి మొదలయ్యే పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు 10వ తరగతి రెగ్యులర్ వారికి, 17 నుంచి 28వ తేదీ వరకూ ఓపెన్ స్కూల్ విద్యార్థులకు ఉదయం 9.30 నుంచి 12.45 వరకూ జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రయివేటు కలిపి జిల్లాలో 133 కేంద్రాల్లో 25,179 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ నుండి 793 మంది విద్యార్థులకు గాను 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా పరీక్షల సమయంలో అవసరమైన బస్సులు నడపాలని ఆర్‌టిసి అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పరీక్షలు కట్టుదిట్టంగా, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాకుండా చూడాలని సంబంధిత అధికారులు, ఇన్విజిలేటర్లకు తెలిపామని చెప్పారు. పరీక్షలు నిర్వహించే సమయంలో అన్నిపరీక్షా కేంద్రాల పరిధిలో 163-బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసి ఉంచాలని ఆదేశించామని తెలిపారు. అన్ని కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులను నియమించామన్నారు. మరో ఐదుగురు అదనపు డిపార్ట్మెంటల్ అధికారులు, 62 మంది కస్టోడియన్లను నియమించామని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు.

పది విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం

జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్

ప్రజాశక్తి - ఏలూరు

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏలూరు జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు డిపోల నుంచి ఈ నెల 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకూ జరుగు పదో తరగతి పరీక్షలకు ఈ మూడు డిపోల నుండి కేవలం హాల్ టికెట్ చూపించి మీ ఇంటి నుంచి పరీక్షా కేంద్రాలకు ఉచిత బస్సు ప్రయాణం చేయొచ్చని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి ఎన్‌విఆర్.వరప్రసాద్ తెలిపారు. ఈ ప్రయాణం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో చేయొచ్చని తెలిపారు. కేవలం పరీక్ష జరుగు రోజుల్లో మాత్రమే ఈ బస్సుల్లోకి ఉచితంగా అనుమతించనున్నట్లు తెలిపారు. పది విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

సమస్యలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి



టి.నరసాపురం : పాదయాత్రలో సిపిఎం నాయకులు

ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రజలు చైతన్య వంతులు కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను మండలంలో 16, 17వ తేదీల్లో నిర్వహించనుండగా మొదటి రోజు ఆదివారం మండల కేంద్రమైన టి.నరసాపురం అంబేద్కర్ సెంటర్లో సిపిఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి అధ్యక్షతన సిపిఎం జిల్లా కార్యదర్శి రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అల్లూరి సీతారామరాజు నగర్, ప్రకాష్‌నగర్, గ్రామాల మీదుగా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్ర రామన్నగూడెం చేరుకుంది. యాత్ర బృందానికి రామన్నగూడెం ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రవి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అంబానీ, అదానీ లాంటి వారు తప్ప అన్ని వర్గాల ప్రజలూ సమస్యలతో కొట్టు మిట్టాడుతున్నారన్నారు. వ్యవసాయ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేవు, ఉపాధి కూలీలకు పనులు లేవు, కనీస వేతనాలు లేవు, చింతలపూడి ఎత్తిపోతల పథకం, గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేతివృత్తులు, చిన్నా పెద్దా వ్యాపారాలు జిఎస్‌టి వల్ల దివాళా తీశాయని వాపోయారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం హామీల అమల్లో విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే డిఎస్‌సిపై మొదటి సంతకం చేస్తానన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 9 నెలలైనా తొలి సంతకానికి అతీగతీలేదని విమర్శించారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి హామీలు అమలవుతాయేలేదోనని ప్రజలు అయోమయంలో పడ్డారన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులందరికీ 2013 భూసేకరణ చట్టం వర్తింపజేస్తూ సదురు భూముల్లో పని చేస్తూ నష్టపోయిన కూలీలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు అన్ని గ్రామాలకూ వర్తింపజేయాలని కూలీలకు రోజుకు కనీస వేతనం రూ.600, రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదల ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇంటి రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పాదయాత్ర చేస్తోందన్నారు. ఈ యాత్ర టి.నరసాపురంలో ప్రారంభమై బొర్రంపాలెం వరకూ సాగుతుందని తెలిపారు. అనంతరం ప్రజా సమస్యలపై ఈ నెల 19న తహాశీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ యాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుడెల్లి వెంకటరావు, మండల కమిటీ సభ్యులు అనుమోలు మురళి, మడకం కుమారి, బ్రిగేడ్ కుమారి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ఆదివారం ఎ.పోలవరంలో ప్రారంభమైంది. ఈ యాత్రకు యాగంటి సీత అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం గ్రామంలో పర్యటించి ఇళ్లు లేని పేదల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీవరత్నం మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రజా సమస్యల పరిష్కారం కావడం లేదన్నారు. మాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ప్రజలు సమస్యలను యాత్ర బృందానికి చెబుతున్నారని తెలిపారు. ఎ.పోలవరంలో ఓ ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు ఉన్నప్పటికీ అర్హులకు ఇళ్లు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రకాలువ మిగులు భూములు వందెకరాల భూమి ఉన్నప్పటికీ పేదలకు భూమి పంపిణీ చేయడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నారు. చల్లవారిగూడెంలో ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, కాలనీ నిర్వాసితులకు విద్యుత్, తాగునీటి సదుపాయం పూర్తిస్థాయిలో లేకపోవడంతో చిన్నపిల్లలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణం పునరావాస సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎ.పోలవరం, చిన్నవారిగూడెం, తాడువాయి, వేగవరం, ఎర్ర కాలువ పరిధిలోని మిగులు భూమిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. తాడువాయి చేపలపేటలో ఇళ్లు కట్టుకోలేక ఇబ్బంది పడుతున్న పేదలకు ఇళ్లు మంజూరు చేసి ప్రభుత్వం నిర్మించాలని కోరారు. సమస్యలపై ఈ నెల 21న స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో మండల కమిటీ సభ్యులు జోడే సూర్యచంద్రరావు, జి.సూర్యకిరణ్, అందుగుల ప్రభాకర్‌రావు, బి.రాంబాబు, నిట్ట నాగరాజు వామిశెట్టి నరసరావు, కె.సుబ్బారావు, పిల్లి.పోతురాజు, పులపాకుల వీర్రాజు, పిల్లి.సుబ్బారావు, పిల్లి చంటి పాల్గొన్నారు.




జంగారెడ్డిగూడెంలో..

మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు

ఆయన త్యాగం చిరస్మరణీయం

జయంతి సందర్భంగా నివాళులర్పించిన కలెక్టర్ వెట్రిసెల్వి



నివాళులర్పిస్తున్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి - ఏలూరు

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో శ్రీరాములు నిస్వార్థ పోరాటయోధునిగా గాంధీజీ నుంచి ప్రశంసలు అందుకున్నారన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన చేసిన ప్రాణత్యాగంతో రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అదే పునాది అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, బిసి కార్పొరేషన్ ఇడి ఎన్.పుష్పాలత, సెట్‌వెల్ సిఇఒ కె.ప్రభాకరరావు, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, డిఎంహెచ్ఒ మాలిని, డిపిఆర్ఒ ఆర్‌విఎస్.రామచంద్రరావు, పలువురు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

కోకో గింజల నాణ్యతపై అవగాహన

జిల్లా ఉద్యాన శాఖాధికారి రామ్మోహన్

ప్రజాశక్తి - ఏలూరు

మన రాష్ట్రంలో కోకోను కొబ్బరి, ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటగా విజయవంతంగా సాగు చేస్తూ గత కొన్నేళ్లుగా రైతులు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎస్.రామ్మోహన్ తెలిపారు. కోకో గింజలకు జాతీయంగా అంతర్జాతీయమైన డిమాండ్, పంట దిగుబడిలో కలిగిన ఒడుదుడుకుల వల్ల సాధారణంగా ఒక కేజీ నాణ్యమైన ఎండు గింజ ఖరీదు రూ.200 నుంచి రూ.250 వరకు ఉండేదల్లా గతేడాది 2024లో రూ.వెయ్యి పైబడి ధర పలికి రైతులకు ఎన్నో రెట్లు లాభాలను అందించిందన్నారు. దీంతో రైతులు అంచనాలు పెరుగుతూ పోయాయని, కాని ప్రస్తుతం కోకో గింజల మార్కెట్ అంచనాలను అందుకోలేక కేజీ రూ.550 నుంచి రూ.650 చొప్పున మంచి నాణ్యమైన గింజలను కొనుగోలుదారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో సమస్యను రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా రాష్ట్ర ఉద్యాన శాఖ రైతులతో చర్చించి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించగా చాక్లెట్ తయారీలో ప్రధాన ముడి సరుకుగా ఉపయోగించే కోకో గింజలను నాణ్యత ప్రమాణాలు పాటించకుండా తయారుచేసి అమ్మకానికి ఉంచినట్లు గమనించి తక్షణమే ఈ సమస్యను నివారించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కోకో గింజల నాణ్యతలో కీలకమైన ఫెర్మెంటేషన్, ఎండబెట్టడం, శుభ్రమైన ప్రదేశాల్లో భద్రపరచడం వంటి మెళకువలను మోండలీజ్ సాంకేతిక అధికారులు మేనేజ్ మెంట్ సమన్వయం ముఖ్యమైన గ్రామాల్లో శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఆదివారం రామసింగవరం, కొండలరావుపాలెం, చక్రాదేవర పల్లి, వంగూరు, తాళ్లగోకవరం వగైరా గ్రామాల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేసి అవగాహనను పెంచి కోకో గింజల నాణ్యతను పెంచి మార్కెట్‌ను స్థిరపరిచే చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - టి.నరసాపురం

అప్పలరాజుగూడెం బాలుర గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ డిఎస్‌బి.శంకరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 5, 6, 7, 8 తరగతుల్లో ఖాళీలు ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశానికి ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25వ తేదీన ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8712625030 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

బత్తులవారిగూడెంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

మండలంలోని బత్తులవారిగూడెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఆదివారం తిరివీధి లక్ష్మీరామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ఉచిత పరీక్షలు నిర్వహించి టిడిపి అధ్యక్షులు ముసునూరు రాజా చేతులమీదుగా ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముసునూరు రాజా మాట్లాడుతూ తిరివీధి కృష్ణ తన తల్లిదండ్రుల పేరిట సేవా ట్రస్ట్ ఏర్పాటుచేసి, నిజమైన పేదలకు, వృద్ధులకు వృద్ధాశ్రమాలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు.

మహిళల భద్రతకే శక్తి యాప్

ఎఎస్‌పి సూర్యచంద్రరావు

జిల్లా వ్యాప్తంగా 6 బృందాలు ప్రారంభం



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎఎస్‌పి సూర్యచంద్రరావు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్‌కు సంబంధించిన ఆరు శక్తి టీమ్‌లను వాటి సేవలను ఆదివారం అదనపు ఎస్‌పి నక్క సూర్యచంద్రరావు ప్రారంభించారు. మహిళలు, బాలికలు, యువతులు, విద్యార్థినులు ఆపదలో ఉంటే వారికి వెంటనే సహాయం అందించేందుకు జిల్లా వ్యాప్తంగా ఏలూరు, పోలవరం, నూజివీడు, జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ల పరిధిలో మొత్తం ఆరు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టీమ్‌లో ఆరుగురు సభ్యులు ఉండేవిధంగా ఏర్పాటు చేశారు. 36 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక ఆరు టీమ్‌లను ఎఎస్‌పి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలకు అభయ హస్తం అందించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ శక్తి యాప్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఎవరైనా ఆపదలో ఉన్నామని ఎస్ఒఎస్ కాల్స్ ద్వారా సమాచారం అందిస్తే వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి చేరుకుని వారికి సహాయం అందించేందుకు ఆరు బృందాలను ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ యాప్‌లో ఎస్ఒఎస్ కాల్స్ ద్వారా ఆపదలో ఉన్నవారి లైవ్ లొకేషన్ కూడా అందుతుందని, తద్వారా వీరికి సేవలందించడం సులభతరం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క మహిళా శక్తి యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఈ శక్తి టీమ్‌లు ఉదయం, సాయంత్రం కళాశాల ప్రాంగణాలు, బహిరంగ ప్రదేశాలు, పార్కులు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో ప్రధాన కూడళ్లలో ఎప్పటికప్పుడు మఫ్టీలో గస్తీ తిరుగుతూ ఉంటారని తెలిపారు. మహిళలు, విద్యార్థులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వీరు క్షుణ్ణంగా తెలుసుకునేందుకు వీలుగా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. శక్తి యాప్ ఉపయోగాలపై విస్తృతమైన అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, మహిళా పోలీసులు, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాస్కెట్ బాల్ కోచ్‌గా నాగరాజు




ప్రజాశక్తి - నూజివీడు టౌన్

అండర్-23 పురుషుల ఆంధ్ర బాస్కెట్ బాల్ టీమ్‌కు ప్రధాన కోచ్‌గా నూజివీడుకు చెందిన పిఎస్.నాగ రాజు ఎంపిక కావడం పట్ల పలువురు సామాజికవేత్తలు ఆదివారం అభినందించారు. ప్రస్తుతం ఇండియన్ ఆర్మీ బాస్కెట్ బాల్ కోచ్‌గా వ్యవహరిస్తున్న నాగరాజు 2004 నుంచి 2010 మధ్య బంగ్లాదేశ్ టూర్‌లో గోల్డ్ మెడల్, సీనియర్ నేషనల్‌లో సిల్వర్, బ్రాంజ్ మెడల్ సాధించారు. నాగరాజు గతంలో అండర్-18 బాలురు జట్టుకు కోచ్‌గా వ్యవహరించినప్పుడు బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

అభివృద్ధి పథకాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

రూ.77 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు ఎంఎల్ఎ బడేటి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే రీతిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథకాలకు పెద్దపీట వేస్తుందని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి తెలిపారు. ఏలూరులో రూ.77 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలను తీర్చడమే తన ధ్యేయమని తెలిపారు. ఆర్థిక సంఘ నిధులతో పెదపాడు మెయిన్ రోడ్డు నుంచి పోలీసు ఎంప్లాయిస్ కాలనీ మెయిన్ రోడ్డుకు రూ.42 లక్షలతో నిర్మించనున్న తారు రోడ్డుకు, 21 డివిజన్ సత్రంపాడు రైల్వే బ్రిడ్జి నుంచి మినీ బైపాస్ మెయిన్ రోడ్డు వరకు రూ.35 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత నగరంలోని ప్రధాన రహదారులకు మెరుగులు దిద్దుతున్నామన్నారు. ఇప్పటికే పలు రహదారులను అభివృద్ధి చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, గూడూరు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఇఒ-1 శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని ఆరు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత సంవత్సరం ఒక పరీక్ష కేంద్రం అదనంగా వచ్చిందని, దీనిని భీమడోలు శ్రీ చైతన్య క్యాంపస్‌లో ఏర్పాటు చేశామని తెలిపారు. మండలవ్యాప్తంగా 1,164 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు. వీరిలో 979 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా, మిగిలిన వారు సప్లమెంటరీ పరీక్షలు రాసేవారన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

ప్రజాశక్తి - చింతలపూడి

పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులందరికి చింతలపూడి ఎంఎల్ఎ సొంగా రోషన్‌కుమార్ ఆల్‌ది బెస్ట్ చెప్పారు. చింతలపూడి గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు.

భీమడోలు : సామాజిక కార్యకర్త మండే సుధాకర్ తన స్వగ్రామంలో విద్యా వ్యాప్తికి, విద్యార్థులను చైతన్యపరచడానికి చేపట్టే కార్యక్రమాలు అభినందనీయమని పలువురు వక్తలు అన్నారు. మండే సుధాకర్ స్వగ్రామమైన సూరప్పగూడెం నుంచి పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ప్రోత్సహించేందుకు పరీక్షా సామగ్రిని ఆదివారం స్థానికంగా గల ప్రార్థన ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అందించారు.

సమస్యల పరిష్కారానికి నేడు నిరసన

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకంలో ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17, 24 తేదీల్లో అన్ని జిల్లాల్లోని సమన్వయకర్త కార్యాలయాల వద్ద శాంతియుతంగా నిరసనలు చేయనున్నట్లు ఎపి ఎన్‌టిఆర్ వైద్య సేవ ఎంప్లాయిస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నెల 27వ తేదీ ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ మంగళగిరి, గుంటూరు దగ్గర శాంతియుత నిరసన కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు. సోమవారం ఏలూరులోని సర్వజన ఆసుపత్రిలో ఎన్‌టిఆర్ వైద్య సేవ కేంద్రం వద్ద నిరసన తెలియ చేయనున్నట్లు తెలిపారు.

టిడిపి కార్యకర్త మృతి

పాడె మోసిన ఎంఎల్ఎ వెంకటరాజు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలోని వెంకటకృష్ణపురం గ్రామంలో టిడిపి కార్యకర్త తాడేపల్లి రమేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకటరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతిమయాత్రలో పాల్గొని రమేష్ పాడె మోశారు. చనిపోయిన కార్యకర్తకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పిల్లల చదువులకు ఎంఎల్ఎ రూ.50 వేలు ఆర్థిక సాయం అందించి ఏ కష్టమొచ్చినా తాము అండగా ఉంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు.

లయన్స్ సేవలు అత్యుత్తమం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు అధ్యక్షతన ఏలూరు గ్రీన్ సిటీలోని లయన్స్ భవనంలో జిల్లా నాలుగో క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది జిల్లాలోని క్లబ్‌లు నిర్వహించిన సేవా కార్యక్రమాల గురించి రీజియన్, జోన్ చైర్ పర్సన్స్, గ్లోబల్ యాక్షన్ టీం కోఆర్డినేటర్లచే సమీక్షా సమావేశం నిర్వహించి సేవా కార్యక్రమాల అభివృద్ధికి జిల్లా చేస్తున్న సేవలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా వేణుబాబు మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన ఏలూరు క్రాంతి కళ్యాణ మండపంలో జరిగే జిల్లా కన్వెన్షన్ కార్యక్రమానికి ఎక్కువ మంది సభ్యులు రిజిస్టర్ చేయించుకుని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ప్రథమ వైస్ గవర్నర్ పాపారావు నాయుడు మాట్లాడుతూ లయన్స్ అందించే సేవలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవని, దానికి మన జిల్లా ముందు వరసలో ఉండటం జిల్లాకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హానరరీ కమిటీ చైర్ పర్సన్ గట్టిం మాణిక్యాలరావు, జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ డాక్టర్ డి.సుబ్బారావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సేవల్లో దాతల భాగస్వామ్యం అభినందనీయం

ప్రజాశక్తి - భీమడోలు

స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో దాతలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావటం అభినందనీయమని పొలసానిపల్లి గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హుసేన అన్నారు. భీమడోలులోని శాఖ పరిపాలన కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దాతల సహకారంతో సమకూర్చిన సుమారు రూ.65 వేల విలువైన శవాలను భద్రపరిచే శీతలీకరణ యంత్రాన్ని సర్పంచి దంపతుల చేతుల మీదుగా శాఖ కార్యవర్గ సభ్యులు స్వీకరించారు. రహీమా బేగం, షేక్ హుసేన దంపతులను మానవత శాఖ కార్యవర్గం సంస్థ జిల్లా సమన్వయకర్త రామిశెట్టి గంగాధరరావు సత్కరించి మెమెంటో అందించారు.

'ప్లాట్ ఫాం రిక్షా కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి'

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు పట్టణ పరిధిలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ప్లాట్ ఫాం రిక్షా కార్మికులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులుగా ఉన్న ప్లాట్ ఫాం రిక్షా కార్మికులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. సమావేశాలు నిర్వహించుకునేందుకు స్థలం కేటాయించి ప్రభుత్వమే కార్యాలయం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కెవి.రమణ మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా పెంకు ఫ్యాక్టరీ కార్మిక సంఘ కార్యాలయం నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎం.నాగరాజు పాల్గొన్నారు.

తాగునీటి సంక్షోభానికి శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి - భీమడోలు

సూరప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పాతూరు ఆవాస ప్రాంతానికి ఏర్పడిన తాగునీటి సంక్షోభానికి పంచాయతీ పాలకవర్గం చొరవతో శాశ్వత పరిష్కారం లభించింది. ఈ విషయమై గ్రామ సర్పంచి వెజ్జు బాలాజీ, పంచాయతీ కార్యదర్శి టి.ముత్తయ్య, గ్రామపంచాయతీ పాలకవర్గం సహాయ సహకారాలతో ఎంపిడిఒ పద్మావతి దేవి, పంచాయతీ విస్తరణ అధికారి ఎ.సుందరి చొరవతో చేపట్టిన కార్యక్రమాన్ని పలువురు అభినందిస్తున్నారు. 1400 జనాభా గల పాతూరు ఆవాస ప్రాంతానికి తాగునీటి కోసం అందుబాటులో ఉన్న చెరువు ఒక్కటే ఆధారం. నీటి సమస్య లేకుండా పంచాయతీ పాలకవర్గం అనుమతితో చెరువు పూడిక కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో చెరువు తాగు నీటి సామర్థ్యం నిల్వ మూడు నుంచి నాలుగు రెట్లుగా పెరిగింది. అభివృద్ధి పరిచిన చెరువులోకి ఆదివారం నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ప్రారంభించారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాలపాలైన ఘటన మండలంలోని మీర్జాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మైలవరం మండలం కీర్తిరాయనిపురం గ్రామానికి చెందిన యశ్వంత్ కుమార్ బైక్‌పై నూజివీడు నుంచి హనుమాన్ జంక్షన్ వైపు వెళుతున్నాడు. ఈ క్రమంలో మీర్జాపురం వద్దకు వచ్చేసరికి బైక్ అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన యశ్వంత్‌కు మార్‌ను స్థానికులు 108 అంబులెన్స్‌లో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అగ్ని ప్రమాదంలో పొగాకు బ్యారన్ దగ్ధం

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మంగపతిదేవిపేట గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున సంభవించిన అగ్ని ప్రమాదంలో వర్జీనియా పొగాకు బ్యారన్ పాక్షికంగా దగ్ధమైంది. శుక్ల బోయిన గోపీచంద్, శుక్లబోయిన వెంకటేష్‌లకు చెందిన బ్యారన్ క్యూరింగ్ దశలో ఉండగా ప్రమాదం సంభవించిందని, జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రం అధికారి జి.అబ్రహం తెలిపారు. ప్రమాదం వల్ల సుమారు రూ.2.50 లక్షల పొగాకు దగ్ధమైందని, మరో రూ.ఐదు లక్షల విలువైన పొగాకును సకాలంలో వచ్చి కాపాడగలిగామని తెలిపారు.

ఆదర్శప్రాయులు పొట్టి శ్రీరాములు

ప్రజాశక్తి - ఏలూరు

పొట్టి శ్రీరాములు నేటి యువతకు ఆదర్శప్రాయులని ఎఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అదనపు ఎస్‌పి ఎన్.సూర్యచంద్రరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితం మనకు ధైర్యం, త్యాగం, పట్టుదల ఎలా ఉండాలో నేర్పుతుందన్నారు. తెలుగు ప్రజల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడన్నారు. యువతకు ఆయన ఆదర్శప్రాయుడని కొనియాడారు. అనంతరం సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పవన్‌కుమార్, కైకలూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ వి.రవికుమార్, ఎస్ఐ రాజారెడ్డి, ఆర్ఎస్ఐ భాస్కరరావు, పోలీస్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు సిటీ : ప్రాణత్యాగం చేసి భాషాప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి బాటలు వేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తన జీవితాన్ని సార్థకం చేసుకున్నారని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి కొనియాడారు. ఏలూరు వసంత్ మహల్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు పార్కులో ఆదివారం ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంఎల్ఎ ముఖ్య అతిథిగా హాజరై అక్కడ ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బడేటి చంటి మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యునిగా నిలిచిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి నాగరాజు, చిన్ని అర్జున్, ఏలూరు అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చక్కా రాజారావు, బ్రహ్మయ్య, తవ్వా అరుణ కుమారి పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కన్నాపురం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఉన్న పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో, వాసవీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి, పలువురు విద్యావేత్తలు పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రమైన ఆగిరిపల్లిలోని మెయిన్ సెంటర్‌లో గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాల వద్ద ఆగిరిపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం, నాయకులు యండూరు రాంబాబు, జూలూరు చంద్రమౌళీశ్వరరావు, కల్లూరు ముక్తేశ్వరరావు, శోభన్‌బాబు, చంద్రశేఖరరావు, నరసింహారావు, రామకృష్ణ, నరసింహ పాల్గొన్నారు.

చాట్రాయి : మండలంలోని చనుబండలో ఆర్యవైశ్య వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షులు నడిపెల్లి కిషోర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు వనమా కిరణ్, కొత్త రామలింగేశ్వరరావు, చవ్వ నారాయణరావు, కొత్తగుండ్ల విశ్వనాథం, వనమా రమేష్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, అప్పారావుపేట

రి.క.నెం./2025 తేది:16-03-2025

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అప్పారావుపేట గ్రామ పంచాయతీకి 2025-2026 సం॥రం.నకు ఈ క్రింది తెల్పిన ప్రకారము ది. 01-4-2025వ తేదీ నుండి 31-3-2026వ తేదీ వరకు అనగా ఒక సం.రం. వరకు పంచాయితీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లెయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 27-03-2025 తేదిన ఉదయం 11.00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12.00 గంటల వరకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకొని పోస్టు ఒక్కంటికి 50/- ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గోనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	చెల్లించవలసి ధరావతు ఒక్కంటికి
1.	పారిశుద్ధ్య పనుల నిర్వహణకు 1 పోస్టులు	రూ. 50/-లు
2.	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 2 పోస్టులు	రూ. 50/-లు
3.	వీధి లైట్లు రిపేరు చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
4.	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 50/-లు
5.	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 50/-లు
6.	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 50/-లు
7.	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 50/-లు
8.	స్టేషనరీ సామానులు సప్లయి	రూ. 50/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.జరుగును.

సం/- **పి.వి. సాయికుమార్,**
గ్రామపంచాయితీ కార్యదర్శి, అప్పారావుపేట
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, పెదకాపవరం

రి.క.నెం./2025 తేది:16-03-2025

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, పెదకాపవరం గ్రామ పంచాయతీకి 2025-2026 సం॥రం.నకు ఈ క్రింది తెల్పిన ప్రకారము ది. 01-4-2025వ తేదీ నుండి 31-3-2026వ తేదీ వరకు అనగా ఒక సం.రం. వరకు పంచాయితీ పనులు చేయుటకు మరియు సామానులు సప్లెయి చేయుటకు ఈ క్రింది వివరించిన ప్రకారం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 27-03-2025 తేదిన ఉదయం 11.00 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 12.00 గంటల వరకు టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. కావున ఆసక్తి గలవారు సదరు టెండర్లు వేసుకొని పోస్టు ఒక్కంటికి 100/- ధరావత్తు చెల్లించి సదరు టెండర్లలో పాల్గోనవలసినదిగా కోరడమైనది. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరములు	చెల్లించవలసి ధరావతు ఒక్కంటికి
1.	పారిశుద్ధ్య పనుల నిర్వహణకు 4 పోస్టులు	రూ. 100/-లు
2.	రక్షిత మంచినీటి సరఫరా పంపు ఆపరేటరు 4 పోస్టులు	రూ. 100/-లు
3.	వీధి లైట్లు రిపేరు చేయుటకు 1 పోస్టు	రూ. 100/-లు
4.	గ్రీన్ అంబాసిడర్లు 2	రూ. 100/-లు
5.	ఆఫీసు స్వీపింగ్ చేయుటకు 1 పోస్టు	రూ. 100/-లు
6.	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు	రూ. 100/-లు
7.	వీధి లైట్స్ విడి భాగములు మరియు కొత్త సెట్స్	రూ. 100/-లు
8.	స్టేషనరీ సామానులు సప్లయి	రూ. 100/-లు
8.	వాటర్ వర్క్స్ సామాన్లు	రూ. 100/-లు

నోట్: గ్రామపంచాయితీ నగదు నిల్వలను బట్టి పేమెంట్లు ఇవ్వబడును.జరుగును.

సం/- **కె. వెంకన్న,**
గ్రామపంచాయితీ కార్యదర్శి, పెదకాపవరం
ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, నెగ్గిపూడి

రి.క.నెం.-/2025 తేది:11-03-2025

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, పెనుమంట్ర మండలం, నెగ్గిపూడి గ్రామ పంచాయతీకి 2025-2026 సం॥రం.నకు ఈ క్రింది తెల్పిన ప్రకారము ది. 01-4-2025వ తేదీ నుండి 31-3-2026వ తేదీ వరకు అనగా ఒక సం.రం.నకు కాల పరిమితి కాంట్రాక్టు పద్ధతి పై సేవలు అందజేయుటకు మరియు ఈ దిగువ అయిటంలకు సంబంధించి సామానులు సరఫరా చేయుటకు నిమిత్తం టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లను ది. 21-03-2025 తేది శుక్రవారం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు మధ్యాహ్నం 3-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. అర్హత కలిగిన వ్యక్తులు ఏజన్సీల టెండర్లు నిబంధనలకు అంగీకరించి తమ టెండరు దరఖాస్తులను సమర్పించవలెను. పూర్తి ఇతర వివరములు కొరు వారు గ్రామ పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసి ధరావతు ఒక్కంటికి
1.	పారిశుద్ధ్య నిర్వహణ - 12 మంది	ఒక్కొక్కరు 50/-లు చొప్పున
2.	మంచినీటి సరఫరా నిర్వహణ -1	రూ. 50/-లు
3.	రక్షిత మంచినీటి సరఫరా పథకం ట్యాంక్ ఆపరేటర్-1	రూ. 50/-లు
4.	వీధి దీపముల రిపేరు పనులు ఎలక్ట్రిషియన్ -1	రూ. 50/-లు
5.	2025-2026 సం॥రం గాను పంచాయితీకి అవసరమైన వీధి దీపములకు ఎల్.ఇ.డి. సెట్స్/ఎల్.ఇ.డి. స్పేర్ పార్ట్స్ తదితర సామానులు సరఫరాచేయుటకు	రూ. 100/-లు
6.	2025-2026 సం॥రం గాను పంచాయితీకి అవసరమైన పారిశుద్ధ్య సామానులు సరపరా చేయుటకు	రూ. 100/-లు
7.	2025-2026 సం॥రం గాను పంచాయితీకి అవసరమైన వీధి వాటర్ వర్క్స్ సామానులు, చేతి పంపుల విడి భాగములు సరపరా చేయుటకు	రూ. 100/-లు
8.	2025-2026 సం॥రం గాను పంచాయితీకి అవసరమైన స్టేషనరీ సామానులు సరపరా చేయుటకు	రూ. 100/-లు
9.	2025-2026 సం॥రం గాను పంచాయితీకి అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందికి వాటర్ వర్క్స్ సిబ్బందికి, అటెండర్ బట్టలు, చెప్పులు, జోళ్ళు, కొబ్బరినూనే, సబ్బులు సరపరా చేయుటకు	రూ. 100/-లు

నోట్: పై 5 నుంచి 9 అయిటమ్స్ సప్లయ్ దారులకు గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుగును.

సం/- **గుత్తికొండ వెంకటేశ్వర్లు**
గ్రామపంచాయితీ కార్యదర్శి, నెగ్గిపూడి

సం/- **మామిడిశెట్టి ధనలక్ష్మి**
సర్పంచ్, గ్రామపంచాయితీ, నెగ్గిపూడి

ప్రజా సమస్యలపై నేటి నుంచి ప్రజా చైతన్య యాత్ర

పోలవరం : ప్రజా సమస్యలపై ఈ నెల 17వ తేదీ నుంచి 25 వరకు తొమ్మిది రోజుల పాటు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిఒ 3కి చట్ట భద్రత కల్పించాలని, ఏజెన్సీ డిఎస్‌సి ప్రకటించాలని, గిరిజనుల సాగులో ఉన్న ఎల్‌టిఆర్ 1/70 చట్ట భూములకు పట్టాలివ్వాలని, అటవీ హక్కుల చట్టం 2006 అమలు, గిరిజన సాగు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిపారు. 2013 భూసేకరణ చట్టప్రకారం పోలవరం నిర్వాసితులందరికీ న్యాయమైన పరిహారం చెల్లించాలని, పునరావాసాలు కల్పించాలని, ఆర్అండ్ఆర్ పునరావాస కాలనీల్లో మౌలిక వసుతులు పూర్తి స్థాయిలో కల్పించాలని, బుట్టాయగూడెం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, పోలవరం 30 పడకల హాస్పిటల్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని, పోలవరం కేంద్రంగా ఏకలవ్య రెసిడెన్సియల్ పాఠశాలను నిర్మించాలని పేర్కొన్నారు.

**IN THE COURT OF THE CHAIRMAN
M.A.C.T. (IST ADDL. DISTRICT JUDGE)
AT: NALGONDA.
M.V. O.P.NO. 95 OF 2021.**

Between:
Bathini Sunitha ...Petitioner
AND
Madhura Vinesh Babu and others. ..Respondents

To
Balaji Projects, D.No. 3-2-20/1, Vidyanagar, Tirupathi, West Godawari District, Pin: 534 134, Andhra Pradesh Rep. by Authorized signatory. (Owner of the Maruthi Swift Dizire Car bearing No. KA-41M-8706)

Take notice that the petitioner had filed the above O.P. for grant of compensation on compensation on account of injuries sustained by her in a motor vehicle accident against you and others. The said case is posted to 11-04-2025 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through Advocate before the court on **11-04-2025** at **10-30 A.M.,** without fail, failing which the matter will be decided against you as per law.

//BY ORDER OF THE COURT//
**REGATTE BHUPAL REDDY
PADAM SEENAIAH**
Advocates, Nalgonda.
Mobile No. 9440442482.

Nalgonda.
Dt.13-03-2025.

**In The Court Of Additional Civil Judge:(Senior Division) Eluru
E.P.No. 6/2024
O.P.No. 269/2015**

Between:
Nerusu Jhansi Lakshmi **...Decree-Holder**
And
Annamadasu Raghava @ Bujji
And 2 others **...Judgement-Debtors**

AUCTION PUBLIATION

WHERE AS the DHR obtained decree against the JDRS above named and the property of 1st JDR brought the below mentioned EP schedule property to sale in the above Execution petition.

WHERE AS the Honourable ADDITIONAL CIVIL JUDGE [SEINOR DIVISION] ELURU fixed the date on 09-04-2025 for the sale of the schedule property by public auction in the court, by ordering publication of the sale for notice to the intending bidders in order to participate in the auction.

TAKE NOTICE that the persons who intended to participate in the auction for purchase of the schedule mentioned property can appear before the Honurable court on 09-04-2025 at 10-30 AM on words and participate in auction. The intended bidders are also brought Adhar cards and produce the same at the time of participating the Auction.

SCHEDULE

West Godavari District, [Now called as Eluru District] Eluru Sub-Registry, Tangellamudi Village, sri Pujitha Resident Flat No.303, second floor, an extent of 950 sq. yards flat and 39.4 sq. yards of site in the following boundaries :

East : open to sky
South : open to sky
West : flot No.302
North : open to sky

in the above boundaries, an extent of 950 Sq. yards of site

**D.H.R. VALUE: Rs.15,00,000/-
Amine Value Rs.10,00,000/-**

D. KRISHNA SASTRY,
Dt. 16..03..2025. Advocates for DHR.
Eluru Eluru.

ప్రకటన

**మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
O.S. No.117/2019**

1.తాళ్ళూరి బాలాజి @ తాళ్ళూరి బాలాజి దాసు వెంకట నారాయణ.
2.తాళ్ళూరి మురళీధర్.
(వాదులు 1, 2 తరపున GPA Holder మన్నే ప్రభాకర బుచ్చి వెంకట కృష్ణ సత్యనారాయణ రావు @ కృష్ణ) ... వాదులు.

AND

1.తాళ్ళూరి రవికుమార్ వర్మ (Died on 29-10-2020).
2.శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి.
3.తాళ్ళూరి త్రి గాయత్రి.
4.తాళ్ళూరి శివ ప్రణవ్. (3, 4 మైనర్లు తరపు తల్లి శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి)
5.శ్రీమతి తాళ్ళూరి మంగతయారు. ... ప్రతివాదులు.
(ది.18-04-2023 సం తేదీన IA No. 356/2021లో ఆర్డర్ ప్రకారం 2 to 5 ప్రతివాదులను ఈ దావాలో చేర్చడమైనది.)

సమన్స్ టు :

D-2: శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి W/o. లేటు రవి కుమార్ వర్మ, స్త్రీ, వయస్సు 47 సం. లు. గృహిణి, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC).
D-3: తాళ్ళూరి త్రి గాయత్రి, D/o. లేటు రవి కుమార్ వర్మ, స్త్రీ, వయస్సు 14 సం. లు, Student, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC).
D-4 : తాళ్ళూరి శివ ప్రణవ్ S/o. లేటు రవి కుమార్ వర్మ, పురుషుడు, వయస్సు 12 సం. లు, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC).
(D3, D4 మైనర్లు తరపు తల్లి D2 - శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి)
D-5 : శ్రీమతి తాళ్ళూరి మంగ తాయరు W/o. రామమూర్తి, స్త్రీ, వయస్సు 80 సం.లు. గృహిణి, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ, పాలకొల్లు, (పాలకొల్లు JCJC).

దావాసమను

తాళ్ళూరి బాలాజి మరియు ఇంకొకరు దావా B-షెడ్యూల్ ఆస్తి యలమంచిలి గ్రామం లో రి.స.నెం. 93/2 రులో య. 1-58 సెంట్లు చెరువులో వారి అనిర్దిష్టపు వాటా య. 0-79 సెంట్లు చెరువున్ను encroachment చేయకుండా వుండుటకు మరియు చెరువు లోనికి నీటి రాక పోకలు మూసి వేయకుండ వుండుటకు Permanent Injunction కోరుతూ తాళ్ళూరి రవి కుమార్ వర్మ గారి పై దావా చేసి యున్నారు. (1వ) ప్రతివాది తాళ్ళూరి రవి కుమార్ వర్మ గారు ది. 29-10-2020 సం. తేదీన కాలం చేసినారు. ఆయన వారసులు అయిన 2 to 5 మిమ్మలను IA No. 356/2021లో **ది. 18-04-2023** సం తేది ఆర్డర్ ప్రకారం 2 to 5 ప్రతివాదులుగా చేర్చినారు. సదరు విషయము మీకు తెలియ చేయుటకు అనేక పర్యాయములు మీకు మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ నర్సాపురం, ప.గో.జిల్లా వారు మీకు ఎన్నిసార్లు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను, మరియు శ్రీ కోర్టు వారి ద్వారా Amendment plaint తో దావసమన్లు పంపినను మీరు తీసుకొనక కావలెనని కాలయాపన చేస్తున్నందున్న మీకు ఈ ప్రకటన ద్వారా ఈ దావా సమను ఇస్తూ మీకు తెలియ చేయునది ఏమనగా **ది. 07-04-2025 సం. తేదీన ఉదయం 10.30 ని.లకు** మీరు స్వయముగా గాని వకీలుద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనవలెను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునన్ని ఇందు మూలముగా మీకు తెలియచేయడమైనది.

కంచర్ల సురేష్ బాబు, G.P.సుదర్శనరావు
నర్సాపురం. వాదుల తరపు అడ్వకేట్స్
ది.16-03-2024. సెల్: 9440111308

ప్రకటన

**మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
I.A.No.485/2022 in O.S. No.117/2019**

1.తాళ్ళూరి బాలాజి @ తాళ్ళూరి బాలాజి దాసు వెంకట నారాయణ.
2.తాళ్ళూరి మురళీధర్.
(వాదులు 1, 2 తరపున GPA Holder మన్నే ప్రభాకర బుచ్చి వెంకట కృష్ణ సత్యనారాయణ రావు @ కృష్ణ) ... పిటిషనర్లు /వాదులు.

AND

1.తాళ్ళూరి రవికుమార్ వర్మ (Died on 29-10-2020).
2.శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి.
3.తాళ్ళూరి త్రి గాయత్రి.
4.తాళ్ళూరి శివ ప్రణవ్. (3, 4 మైనర్లు తరపు తల్లి శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి)
5.శ్రీమతి తాళ్ళూరి మంగతయారు.
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు.
(ది.18-04-2023 సం తేదీన IA No. 356/2021 లో ఆర్డర్ ప్రకారం 2 to 5 ప్రతివాదులను ఈ దావా లో చేర్చడమైనది.)

Proposed parties / Respondents ;
6.శ్రీమతి యాదల కనక దుర్గా W/o. వేంకటేశ్వర రావు, స్త్రీ, వయస్సు 35 సం. లు, గృహిణి, డోర్ నెం. 3-52, SBI దగ్గర, మైన్ రోడ్, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
7.కొడవాటి ఆనంద బాబు S/o. సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 37 సం. లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
8.కొడవాటి దావీద్ కుమార్ S/o. సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 39 సం.లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
9.శ్రీ బండారు వెంకట జోగ సత్యనారాయణ, S/o. వీరస్వామి, పురుషుడు, వయస్సు 45 సం.లు, డోర్ నెం. 9-126, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
10.చివటపు వెంకట సాయి అజయ్ S/o.హనుమంత రావు, పురుషుడు, వయస్సు 30 సం.లు, డోర్ నెం. 9-3, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
11.తహశీల్దార్, యెలమంచిలి.
12.ది సెక్రెటరీ, గ్రామపంచాయతి, యెలమంచిలి.

నోటీసు టు :
R-4: తాళ్ళూరి శివ ప్రణవ్ S/o. లేటు రవి కుమార్ వర్మ, పురుషుడు, వయస్సు 12 సం.లు, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC). (R4 మైనరు తరపు తల్లి R2 - శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి.)

నోటీసు

తాళ్ళూరి బాలాజి మరియు ఇంకొకరు దావా B-షెడ్యూల్ ఆస్తి యలమంచిలి గ్రామంలో రి.స. నెం. 93/2 రులో య. 1-58 సెంట్లు చెరువులో వాదుల అనిర్దిష్టపు వాటా య. 0-79 సెంట్లు చెరువున్ను encroachment చేయకుండా వుండుటకు మరియు చెరువు లోనికి నీటి రాక పోకలు మూసి వేయకుండ వుండుటకు Permanent Injunction కోరుతూ ప్రతివాది తాళ్ళూరి రవి కుమార్ వర్మ గారి పై దావా చేసియున్నారు. దావా పెండింగ్‌లో వుండగా ప్రతివాది తన అనిర్దిష్టపు వాటా య. 0-79 సెంట్లు చెరువు మింజువలే ఒక ప్రక్క పూడ్చి వేసి Proposed Parties 6 to 10 లకు అమ్మినారు కావున వారిని మరియు 11 & 12 లను కూడా ఈ దావాలో పార్టీలుగా చేర్చమని వాదులు/పిటిషర్లు Order 1 Rule 10 పిటీషన్ వేసినారు. సదరు విషయము మీకు (R4) తెలియ చేయుటకు అనేక పర్యాయములు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ నర్సాపురం, ప.గో. జిల్లా వారు మీకు ఎన్నిసార్లు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను, మరియు శ్రీ కోర్టు వారి ద్వారా పిటీషన్ కాపి తో నోటీసు పంపినను మీరు తీసుకొనక కావలెనని కాలయాపన చేస్తున్నందున్న మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఇస్తూ మీకు తెలియచేయునది ఏమనగా ది. **07-04-2025 సం. తేదీన ఉదయం 10.30 ని.లకు** మీరు స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనవలెను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించ బడునన్ని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

కంచర్ల సురేష్ బాబు, G.P.సుదర్శనరావు
నర్సాపురం. వాదుల తరపు అడ్వకేట్స్
ది.16-03-2024. సెల్: 9440111308

ప్రకటన

**మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
IA.No.712 /2024 in I.A.No.485/2022 in O.S. No.117/2019**

1.తాళ్ళూరి బాలాజి @ తాళ్ళూరి బాలాజి దాసు వెంకట నారాయణ.
2.తాళ్ళూరి మురళీధర్.
(వాదులు 1, 2 తరపున GPA Holder మన్నే ప్రభాకర బుచ్చి వెంకట కృష్ణ సత్యనారాయణ రావు @ కృష్ణ) ... పిటిషనర్లు /వాదులు.

AND

1.తాళ్ళూరి రవికుమార్ వర్మ (Died on 29-10-2020).
2.శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి.
3.తాళ్ళూరి త్రి గాయత్రి.
4.తాళ్ళూరి శివ ప్రణవ్. (3, 4 మైనర్లు తరపు తల్లి శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి)
05.శ్రీమతి తాళ్ళూరి మంగతయారు.
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు.
(ది.18-04-2023 సం తేదీన IA No.356/2021లో ఆర్డర్ ప్రకారం 2 to 5 ప్రతివాదులను ఈ దావాలో చేర్చడమైనది.)

Proposed parties / Respondents ;
6.శ్రీమతి యాదల కనక దుర్గా W/o.వేంకటేశ్వర రావు, స్త్రీ, వయస్సు 35 సం. లు, గృహిణి, డోర్ నెం. 3-52, SBI దగ్గర, మైన్ రోడ్, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
7.కొడవాటి ఆనంద బాబు S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 37 సం. లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
8.కొడవాటి దావీద్ కుమార్ S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 39 సం.లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
9.శ్రీ బండారు వెంకట జోగ సత్యనారాయణ S/o. వీర స్వామి, పురుషుడు, వయస్సు 45 సం.లు, డోర్ నెం. 9-126, యెలమంచిలి-534 268, నర్సాపురం JCJC.
10.చివటపు వెంకట సాయి అజయ్ S/o. హనుమంత రావు, పురుషుడు, వయస్సు 30 సం.లు, డోర్ నెం. 9-3, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
11.తహశీల్దార్, యెలమంచిలి.
12.ది సెక్రెటరీ, గ్రామపంచాయతి, యెలమంచిలి.

నోటీసు టు :
R-4: తాళ్ళూరి శివ ప్రణవ్ S/o. లేటు రవి కుమార్ వర్మ, పురుషుడు, వయస్సు 12 సం.లు, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC). (R4 మైనరు తరపు తల్లి R2 - శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి.)

నోటీసు

తాళ్ళూరి బాలాజి మరియు ఇంకొకరు దావా B- షెడ్యూల్ ఆస్తి య. 1-58 సెంట్లు చెరువు లో వారి అనిర్దిష్టపు వాటా య. 0-79 సెంట్లు చెరువున్ను encroachment చేయకుండా వుండుటకు మరియు చెరువు లోనికి నీటి రాక పోకలు మూసి వేయకుండ వుండుటకు Permanent Injunction కోరుతూ తాళ్ళూరి రవి కుమార్ వర్మ గారి పై దావా చేసి యున్నారు. దావా పెండింగ్‌లో వుండగా ప్రతివాది తాళ్ళూరి రవి కుమార్ వర్మ తన అనిర్దిష్టపు వాటా య.0-79 సెంట్లు చెరువు మింజువలే ఒక ప్రక్క పూడ్చి వేసి Proposed Parties 6 to 10 లకు అమ్మినారు కావున వారిని మరియు 11 & 12 లను కూడా ఈ దావా లో పార్టీలుగా చేర్చమని వాదులు/పిటిషర్లు Order 1 Rule 10 పిటిషన్ వేసినారు. సదరు పిటిషను Amendment చేయవలెనని వాదులు పై నెంబరు పిటిషను Order 6 rule 17గా వేసినారు. సదరు విషయము మీకు (R4) తెలియ చేయుటకు అనేక పర్యాయములు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ నర్సాపురం, ప.గో. జిల్లా వారు మీకు ఎన్ని సార్లు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను, మరియు శ్రీ కోర్టు వారి ద్వారా ఈ పిటిషన్ కాపితో నోటీసు పంపినను మీరు తీసుకొనక కావలెనని కాలయాపన చేస్తున్నందున్న మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఇస్తూ మీకు తెలియ చేయునది ఏమనగా **ది. 07-04-2025 సం. తేదీన ఉదయం 10.30 ని.లకు** మీరు స్వయముగా గాని వకీలుద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనవలెను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునన్ని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

కంచర్ల సురేష్ బాబు, G.P.సుదర్శనరావు
నర్సాపురం. వాదుల తరపు అడ్వకేట్స్
ది.16-03-2024. సెల్: 9440111308

ప్రకటన

**మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
I.A.No.487/2022 in O.S. No.117/2019**

1.తాళ్ళూరి బాలాజి @ తాళ్ళూరి బాలాజి దాసు వెంకట నారాయణ.
2.తాళ్ళూరి మురళీధర్.
(వాదులు 1, 2 తరపున GPA Holder మన్నే ప్రభాకర బుచ్చి వెంకట కృష్ణ సత్యనారాయణ రావు @ కృష్ణ) ... పిటిషనర్లు /వాదులు.

AND

1.తాళ్ళూరి రవికుమార్ వర్మ (Died on 29-10-2020).
2.శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి.
3.తాళ్ళూరి త్రి గాయత్రి.
4.తాళ్ళూరి శివ ప్రణవ్. (3, 4 మైనర్లు తరపు తల్లి శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి)
05.శ్రీమతి తాళ్ళూరి మంగతయారు.
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు.
(ది.18-04-2023 సం తేదీన IA No.356/2021లో ఆర్డర్ ప్రకారం 2 to 5 ప్రతివాదులను ఈ దావాలో చేర్చడమైనది.)

Proposed parties / Respondents ;
6.శ్రీమతి యాదల కనక దుర్గా W/o.వేంకటేశ్వర రావు, స్త్రీ, వయస్సు 35 సం.లు, గృహిణి, డోర్ నెం. 3-52, SBI దగ్గర, మైన్ రోడ్, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
7.కొడవాటి ఆనంద బాబు S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 37 సం. లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
8.కొడవాటి దావీద్ కుమార్ S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 39 సం.లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
9.శ్రీ బండారు వెంకట జోగ సత్యనారాయణ S/o. వీర స్వామి, పురుషుడు, వయస్సు 45 సం.లు, డోర్ నెం. 9-126, యెలమంచిలి-534 268, నర్సాపురం JCJC.
10.చివటపు వెంకట సాయి అజయ్ S/o. హనుమంత రావు, పురుషుడు, వయస్సు 30 సం.లు, డోర్ నెం. 9-3, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
11.తహశీల్దార్, యెలమంచిలి.
12.ది సెక్రెటరీ, గ్రామపంచాయతి, యెలమంచిలి.

నోటీసు టు :
R-4: తాళ్ళూరి శివ ప్రణవ్ S/o. లేటు రవి కుమార్ వర్మ, పురుషుడు, వయస్సు 12 సం.లు, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC). (R4 మైనరు తరపు తల్లి R2 - శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి.)

నోటీసు

తాళ్ళూరి బాలాజి మరియు ఇంకొకరు దావా B-షెడ్యూల్ ఆస్తి యలమంచిలి గ్రామంలో రి.స. నెం. 93/2రులో య.1-58 సెంట్లు చెరువులో వారి అనిర్దిష్టపు వాటా య.0-79 సెంట్లు చెరువున్ను encroachment చేయకుండా వుండుటకు మరియు చెరువు లోనికి నీటి రాక పోకలు మూసి వేయకుండ వుండుటకు Permanent Injunction కోరుతూ ప్రతివాది తాళ్ళూరి రవి కుమార్ వర్మ గారి పై దావా చేసి యున్నారు. దావా పెండింగ్ లో వుండగా ప్రతివాది తన అనిర్దిష్టపు వాటా య. 0-79 సెంట్లు చెరువున్ను ఉత్తరం ప్రక్క పూడ్చి వేసి Proposed Parties 6 to 10 లకు అమ్మినారు. కావున వీరి యొక్క రిజిష్టర్ క్రయ దస్తావేజులు మరియు Proposed parties 11 & 12 కు పంపిన నోటీసులు, ఫోటోలు శ్రీ కోర్టు వారు వాదుల తరపు తీసుకొని వారి సాక్ష్యం లో కూడా తీసుకోవలెనని కోరుతూ Order 7 Rule 14 రుగా పై నెంబరు పిటిషన్ వేసినారు. సదరు విషయము మీకు (R4) తెలియ చేయుటకు అనేక పర్యాయములు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ నర్సాపురం, ప.గో. జిల్లా వారు మీకు ఎన్ని సార్లు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను, మరియు శ్రీ కోర్టు వారి ద్వారా పిటిషన్ కాపి తో నోటీసు పంపినను మీరు తీసుకొనక కావలెనని కాలయాపన చేస్తున్నందున్న మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఇస్తూ మీకు తెలియచేయునది ఏమనగా **ది. 07-04-2025 సం. తేదీన ఉదయం 10.30 ని.లకు** మీరు స్వయముగా గాని వకీలుద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనవలెను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునన్ని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

కంచర్ల సురేష్ బాబు, G.P.సుదర్శనరావు
నర్సాపురం. వాదుల తరపు అడ్వకేట్స్
ది.16-03-2024. సెల్: 9440111308

ప్రకటన

**మహారాజశ్రీ నర్సాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో
I.A.No.486/2022 in O.S.No.117/2019**

1.తాళ్ళూరి బాలాజి @ తాళ్ళూరి బాలాజి దాసు వెంకట నారాయణ.
2.తాళ్ళూరి మురళీధర్.
(వాదులు 1, 2 తరపున GPA Holder మన్నే ప్రభాకర బుచ్చి వెంకట కృష్ణ సత్యనారాయణ రావు @ కృష్ణ) ... పిటిషనర్లు /వాదులు.

AND

1.తాళ్ళూరి రవికుమార్ వర్మ (Died on 29-10-2020).
2.శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి.
3.తాళ్ళూరి త్రి గాయత్రి.
4.తాళ్ళూరి శివ ప్రణవ్. (3, 4 మైనర్లు తరపు తల్లి శ్రీమతి తాళ్ళూరి శ్రీ దేవి)
5.శ్రీమతి తాళ్ళూరి మంగతయారు.
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు.
(ది.18-04-2023 సం తేదీన IA No. 356/2021లో ఆర్డర్ ప్రకారం 2 to 5 ప్రతివాదులను ఈ దావాలో చేర్చడమైనది.)

Proposed parties / Respondents ;
6.శ్రీమతి యాదల కనక దుర్గా W/o.వేంకటేశ్వర రావు, స్త్రీ, వయస్సు 35 సం. లు, గృహిణి, డోర్ నెం. 3-52, SBI దగ్గర, మైన్ రోడ్, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
7.కొడవాటి ఆనంద బాబు S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 37 సం. లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
8.కొడవాటి దావీద్ కుమార్ S/o.సత్యనారాయణ, పురుషుడు, వయస్సు 39 సం.లు, వ్యవసాయం, డోర్ నెం. 9-135, పెద్ద చెరువు గట్టు, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
9.శ్రీ బండారు వెంకట జోగ సత్యనారాయణ S/o. వీర స్వామి, పురుషుడు, వయస్సు 45 సం.లు, డోర్ నెం. 9-126, యెలమంచిలి-534 268, నర్సాపురం JCJC.
10.చివటపు వెంకట సాయి అజయ్ S/o. హనుమంత రావు, పురుషుడు, వయస్సు 30 సం.లు, డోర్ నెం. 9-3, యెలమంచిలి - 534 268, నర్సాపురం JCJC.
11.తహశీల్దార్, యెలమంచిలి.
12.ది సెక్రెటరీ, గ్రామపంచాయతి, యెలమంచిలి.

నోటీసు టు :
R-4: తాళ్ళూరి శివ ప్రణవ్ S/o. లేటు రవి కుమార్ వర్మ, పురుషుడు, వయస్సు 12 సం.లు, ఫ్లాట్ నెం. 506, బ్రాడిపేట, స్వప్న లేక్ వ్యూ , పాలకొల్లు, (పాలకొల్లు JCJC). (R4 మైనరు తరపు తల్లి R2 - శ్రీమతి తాళ్ళూరి శ్రీదేవి.)

నోటీసు

తాళ్ళూరి బాలాజి మరియు ఇంకొకరు దావా B-షెడ్యూల్ ఆస్తి యలమంచిలి గ్రామంలో రి.స.నెం.93/2 రులో య.1-58 సెంట్లు చెరువులో వాదుల అనిర్దిష్టపు వాటా య.0-79 సెంట్లు చెరువున్ను encroachment చేయకుండా వుండుటకు మరియు చెరువు లోనికి నీటి రాక పోకలు మూసి వేయకుండ వుండుటకు Permanent Injunction కోరుతూ ప్రతివాది తాళ్ళూరి రవి కుమార్ వర్మ గారి పై దావా చేసియున్నారు. దావా పెండింగ్ లో వుండగా ప్రతివాది తన అనిర్దిష్టపు వాటా య.0-79 సెంట్లు చెరువున్ను ఉత్తరం ప్రక్క పూడ్చి వేసి Proposed Parties 6 to 10 లకు అమ్మినారు. [illegible] Proposed parties 6 to 10 [illegible] Temporary Injunction కోరుతూ Order 39 Rule 1 & 2 [illegible] (R4) తెలియచేయుటకు అనేక పర్యాయములు మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడీషియల్ 1st క్లాస్ మెజిస్ట్రేట్ నర్సాపురం, ప.గో. జిల్లా వారు మీకు ఎన్నిసార్లు రిజిష్టర్ పోస్ట్ ద్వారాను, మరియు శ్రీ కోర్టు వారి ద్వారా పిటిషన్ కాపీ తో నోటీసు పంపినను మీరు తీసుకొనక కావలెనని కాలయాపన చేస్తున్నందున్న మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసు ఇస్తూ మీకు తెలియచేయునది ఏమనగా **ది. 07-04-2025 సం. తేదీన ఉదయం 10.30 ని.లకు** మీరు స్వయముగా గాని వకీలుద్వారా గాని హాజరు అయ్యి మీ వాదన తెలియజేసుకొనవలెను, లేని యెడల సదరు దావా మీ పరోక్షమున తీర్మానించబడునన్ని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

కంచర్ల సురేష్ బాబు, G.P.సుదర్శనరావు
నర్సాపురం. వాదుల తరపు అడ్వకేట్స్
ది.16-03-2024. సెల్: 9440111308